

సత్తా చాటారు..!

- రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ ఫలితాలు
- ప్రథమ సంవత్సరంలో 73 శాతం
- ద్వితీయ సంవత్సరంలో 83 శాతం
- ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో పెరిగిన ఉత్తీర్ణత

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గత 20 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా కర్నూలు జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో కూడా ఉత్తమ ఫలితాలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇంటర్ విద్యాశాఖ అధికారులు, అధ్యాపకుల కృషి, చొరవ వలన కూడా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలు అంచనాలను మించి వచ్చాయి. కర్నూలు జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 20,420 మంది పరీక్షలకు హాజరు కాగా, 14,859 మంది విద్యార్థులు పాసై 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 18,093 మంది హాజరు కాగా, ఇందులో 14,967 మంది పాసై 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. కర్నూలు జిల్లా ఇంటర్ బోర్డు చరిత్రలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు రికార్డు స్థాయిలో నిలిచాయి. రాష్ట్రంలోనే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 73 శాతం సాధించి రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా 8వ స్థానంలో, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించి 11వ స్థానంలో నిలిచింది. కర్నూలు ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపునకు చెందిన విద్యార్థిని బండి పావని 983/1000, ఇదే కళాశాలకు చెందిన విద్యార్థిని పి. లలితారాణి 977/1000మార్కులు సాధించారు. కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థిని రాజేశ్వరి 982 మార్కులు సాధించి అబ్బురపరిచారు. అలాగే పంచలింగాల కేజీబీవీకి చెందిన టి. మానస ఏఅండ్‌టీ గ్రూపులో 992/1000 మార్కులు, ఇదే కళాశాలకు చెందిన యు. మానస 991/1000 మార్కులు, కర్నూలు బీ. క్యాంపు ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఈశ్వర్ రెడ్డి కంప్యూటర్ సైన్స్ విభాగంలో 982/1000 మార్కులు సాధించారు. ఈ ఫలితాలను పరిశీలిస్తే కార్పొరేట్ కళాశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో చదివే విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. కర్నూలు జిల్లాలో గత ఐదు సంవత్సరాల ఇంటర్ ఫలితాలు పరిశీలిస్తే వివరాలు ఇలా ఉన్నాయి.





బండి పావని ఎంపీసీ (983) | పి. లలితారాణి ఎంపీసీ (977) | కే. రాజేశ్వరి ఎంపీసీ (982)

ప్రైవేటు జూనియర్ కళాశాలలో

జిల్లాలోని 81 ప్రైవేటు జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జనరల్ కోర్సులో 13,920 మందికి గాను 10,891 మంది పాసై 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 12,419 మందికిగాను 10,758 మంది పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ యాజమాన్యాల జూనియర్ కళాశాలలో..

జిల్లాలోని 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనరల్ కోర్సులో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 3,112 మంది పరీక్షకు హాజరుకాగా, 1529 మంది పాసై 49 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 2848 మంది పరీక్షకు హాజరు కాగా, 1853 మంది పాసై 65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 185 మందికి 171 మంది పాసై 92 శాతం ద్వితీయ సంవత్సరంలో 168 మందికి గాను 163 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 145 మంది పరీక్షకు హాజరు కాగా 144 మంది పాసై 99 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 123 మందికి గాను 120 మంది పాసై 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. నాలుగు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 467 మందికి గాను 286 మంది పాసై 61 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 411 మందికి గాను 305 మంది పాసై 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సులో 1325 మంది పరీక్షకు హాజరు కాగా, 817 మంది పాసై 61.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1052 మంది విద్యార్థులు హాజరు కాగా, 783 మంది పాసై 74.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే జిల్లాలోని డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 643 మంది పరీక్షకు హాజరు కాగా, 631 మంది పాసై 98.13 శాతం ఉత్తీర్ణత సాధించారు. వెల్దుర్తి, పత్తికొండ రెసిడెన్షియల్ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. కర్నూలు జిల్లాలోని 26 కేజీబీవీల్లో జనరల్ కోర్సులో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 722 మందికి గాను 542 మంది పాసై 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 534 మందికి గాను 475 మంది పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. పంచలింగాల కేజీబీవీలోని ఒకేషనల్ కోర్సులో ఏఅండ్ టీ కోర్సులో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని టి. మానస 992/1000 మార్కులు, అలాగే ఇదే కళాశాలకు చెందిన యు. మానస 991/100 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. మూడు కేజీబీవీల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాలో టాపర్స్

- సీనియర్ ఎంపీసీ విభాగంలో టాపర్స్ : కే. రాజేశ్వరి - 992/1000, మద్దిలహరి - 991/1000, కే. జోహ - 990/1000, బి. గోపినాథ్ - 990, ముల్ల అఫ్రహా సన్నా 990, పి. హరిణి 989, కనికె చరణ్ కుమార్ 989, ముక్కమల్ల వెంకట హర్షనందిని 988, బట్ల చార్మిల 998, ఎర్రగుంట్ల రమ్యశ్రీ 988, షేక్ రుక్సానాబీ 987, బండి పావని 986, పి.లలితారాణి 977,
- సీనియర్ ఒకేషనల్ విభాగంలో - ఆస్పరి కేజీబీవీ - ఎస్. నిర్మల 996/1000.
- సీనియర్ బైపీసీ విభాగంలో టాపర్స్: దుగ్గి అఖిల - 989, దీపిక వేముగోడు 988, ఉప్పర శరణ్య సాయి 988, సురవరపు నాయన హర్షిత యాదవ్ 988, మరాఠి మౌనిక జాదవ్ 988, సీహెచ్ సాధృశ్య 988.

సంవత్సరం	మొదటి సంవత్సరం			రెండో సంవత్సరం		
	హాజరు	పాస్	పర్సంటేజీ	హాజరు	పాస్	పర్సంటేజీ
2021	38,158	38,158	వంద శాతం (కొవిడ్ టైం)	38,285	38,285	వంద శాతం (కొవిడ్ టైం)
2022	33,002	15,602	47 శాతం	30,913	17,031	55 శాతం
2023	29,772	16,638	56 శాతం	26,980	17,719	66 శాతం
2024	19,818	13,394	68 శాతం	17,294	13,210	76 శాతం
2025	20,420	14,859	73 శాతం	18,093	14,967	83 శాతం

మే 12 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12 నుంచి 20వ తేదీ వరకు కొనసాగుతాయని ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి శనివారం తెలిపారు. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు, ఇంప్రూవ్ మెంటు కోసం ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజులు చెల్లించాలన్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరుగుతాయన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యు ఎగ్జామినేషన్ జూన్ 6వ తేదీన పర్యావరణ పరీక్ష జరుగుతుందన్నారు. ఏప్రిల్ 13 నుంచి 22వ తేదీ వరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'బనవాసి' విద్యార్థినుల ప్రతిభ

- ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత
- కళాశాల టాపర్‌గా ధృతికాబాయి



ధృతికాబాయి | జాహ్నవి | వైష్ణవి | లహరి | తస్లీం | హేమంతి | నందిని

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బనవాసి గురుకుల కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 127 మంది విద్యార్థినులకు గాను అందరూ ఉత్తీర్ణులైనారు. ఎంపీసీలో ధృతికాబాయి 987/1000 మార్కులు సాధించి ప్రథమ, యు. రష్మిత 984/1000 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలబడ్డారు. ధృతికాబాయి కళాశాల టాపర్‌గా నిలిచింది. బైపీసీలో యు. జాహ్నవి 986/1000 ప్రథమ, బి. సాయిశివాణి 985/1000 ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. ఎంఈసీలో వి. వైష్ణవి 979/1000 మొదటి స్థానంలోను, సి. నాగయశోద 963/1000, ద్వితీయ స్థానంలో నిలిచారు. ఫస్టియర్ ఎంపీసీలో బి.లహరి 465/470 మొదటి, కె. వర్షిణి 463/470 రెండో స్థానంలో నిలిచారు. బైపీసీలో ఎస్. తస్లీం 434/440 ఫస్ట్, పి.అలిహసుల్తాన 433/440 సెకండ్ ప్లేస్‌లో, ఎంఈసీలో కె.హేమంతి, ఎం.నందిని 485/500 మొదటి, బి. మౌల్య 484/500 ద్వితీయ స్థానాల్లో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ గీర్వాణి తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



- అందరూ ఆరోగ్యసేవలపై సంతృప్తి చెందాలి
- పీపీపీ కింద ఆదోని మెడికల్ కాలేజీ
- ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల
- డీఎంఈ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.డీవీఎస్ఎల్ నరసింహం అన్నారు. శనివారం కర్నూలుకు వచ్చిన ఆయన కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణంలోని కాన్ఫరెన్స్ హాల్లో హెచ్‌వోడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్య సేవల పట్ల ప్రజలందరూ సంతృప్తి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న ఆదోని, పులివెందుల, మదనపల్లె, మార్కాపురం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్‌లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఓపీడీ బ్లాక్ విషయం వైద్యఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్రైం కేసుల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేస్తున్నారని, బయటి సమాజానికి ఇది మాత్రమే కనిపిస్తుందని, తెర వెనుక మాత్రం ఫోరెన్సిక్ వైద్యులే ఉన్నారన్నారు. చాలా కేసుల్లో డాక్టర్ల పోస్టుమార్టం నివేదికలు ఆధారంగా సాక్ష్యాలు లభిస్తాయని, అందుకే పోలీసులు, ఫోరెన్సిక్ వైద్యుల మధ్య బంధం నెలకొందన్నారు. ప్రిన్సిపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కే.చిట్టినరసమ్మ, డా.కే.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గతంలో పోలిస్తే ఫోరెన్సిక్ విభాగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.సీఎస్ కృష్ణప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొ.డా.వీరనాగిరెడ్డి, ఏపీఎఫ్‌ఎంటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.సుబ్బారావు, వివి రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు పాల్గొన్నారు.

జై హనుమాన్...

కర్నూలులో ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర





కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ సంయుక్తంగా శనివారం సాయంత్రం కర్నూలు నగరంలో జరిగిన వీర హనుమాన్ శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. పాతనగరంలోని జమ్మిచెట్టు సమీపంలో గల లలితా పీఠంలో భారీ హనుమాన్ విగ్రహాన్ని వాహనంపై నిలిపి పూజలు చేశారు. ఈ పూజల్లో కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి వెంకట్రామయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మహేష్, జిల్లా అధ్యక్షుడు టీజీ మద్దిలేటి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, వీహెచ్‌పీ రాష్ట్ర సంపర్క్ ప్రతాపరెడ్డి, వీహెచ్‌పీ ప్రతినిధులు గోరంట్ల రమణ, మీనుగ రాజేశ్, నీలి నరసింహ, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఈ శోభాయాత్ర వన్‌టౌన్, పూలబజార్, పెద్దమార్కెట్, కొండారెడ్డి బురుజు, రాజ్‌విహార్ మీదుగా బుధవారపేట వరకు కొనసాగింది.

శోభాయాత్రకు భారీ బందోబస్తు

కర్నూలు క్రైం: హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయాలు, శోభాయాత్రలకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు.




హనుమాన్ శోభాయాత్రలో వీహెచ్‌పీ ప్రతినిధులు




పాల్గొన్న ఎంపీ బస్తిపాటి, మాజీ మంత్రి టీజీ వెంకటేశ్

తుంగభద్ర తీరం సాహిత్యం



స్నేహానికి నిర్వచనం 'పుస్తకం నా నేస్తం'

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గొప్ప వారి చరిత్రలను తిరగేస్తే...పుస్తకాలే వారి జీవితాలను ప్రభావం చేసినట్లు తెలుస్తుంది. ఎందరో మహనీయులు తమ జీవిత చరిత్రల్లో ఇదే తెలియజేశారు. ఒక మంచి పుస్తకం మనకు ఒక మంచి స్నేహితునిగా అండగా ఉంటుంది. స్నేహానికి పుస్తకం నిర్వచనం ఇస్తుంది. ఈ సత్యాన్ని చాటడానికి నవ్యాంధ్రప్రదేశ్ ఉత్తమ రచయిత పురస్కారం అందుకున్న డాక్టర్ బీవీ స్వరూప్ సిన్హా 'పుస్తకం నానేస్తం' కవితా సంకలనం తీసుకొచ్చారు. ఈ పుస్తకాన్ని సాహిత్య యోగి వియోగి (కోపల్లె విజయప్రసాద్)కి అంకితం చేశారు. ఈ కవితా సంకలనంలో పుస్తకం మహత్తర శక్తి, గ్రంథాలయాల ప్రాధాన్యత, పుస్తక పఠనం ఆవశ్యకత, మాతృభాషా పరిరక్షణ, ప్రపంచ శాంతి, మహిళా సాధికారత వంటి అనేక అంశాలపై కవితలు ఉన్నాయి. ఆధునిక యాంత్రిక జీవనంలో కొట్టుకుపోతూ, సాంఘిక మాధ్యమాలతో కాలయాపన చేస్తున్న వారికి హితబోధ చేస్తూ 'అక్షరార్చన చేస్తూ హృదయాలోచనలను విశాల పరచుకునే మంచి గుణాన్ని ప్రోది చేసే అక్షర భాండాగారమే పుస్తకం' అని వర్ణిస్తారు. 'జీవిత బాటను సుగమ మార్గం చేస్తూ నా చేయిపట్టి ముందుకు నడిపే నా జీవిత నేస్తం నా పుస్తకం' అంటూ, 'జీవితానికి దర్పణంగా చూపించేదైనా, నమ్మకాన్నిచ్చే నేస్తమైనా, మానవ మనుగడను సుగమం చేసే సౌరభమైనా, సమస్యను పరిష్కరించే ఆత్మబంధువైనా..అంది కేవలం పుస్తకమే అని అంటారు రచయిత. 'సరస్వతీ నిలయం గ్రంథాలయం, సద్గ్రంథాలకు నిలయం అచ్చ తెలుగులో పొత్తపు గుడి' అంటూ గ్రంథాలయాన్ని చక్కని తేట తెలుగు మటలతో పొత్తపు గుడిగా అభివర్ణించారు. 'గ్రంథ పఠనం మనసుతో మననం చేసే మౌనజ్ఞానార్చన' అంటూ బోధపరిచారు. ఏది న్యూ ఇయర్, నువ్వే ఓ కొత్త కవిత కావాలి, మనసున్న తల్లి శార్వరి, చైతన్య గీతం, రావమ్మా ఓ కోయిలమ్మ ఇలా కొన్ని కవితలు ఉగాదిని ఆహ్వానిస్తాయి. పాశ్చాత్య వెర్రిపోకడలను త్యజించి, అచ్చ తెలుగు ఆచార వ్యవహారాలను వంట బట్టించుకోవాలన్న సందేశాన్ని ఈ కవితల ద్వారా పాఠకులకు అందించారు. అంబేడ్కర్ ఆశయాలను అపహాస్యం చేసే ధోరణిని నిరసిస్తూ 'భరతమాత కంట రక్తాశ్రువులు' అనే కవితలో 'గాయం నుంచి కారే రుధిరం కులం మతం ప్రాంతం బట్టి మార్చుకోదుగా, తన వర్ణం దేశం రాష్ట్రం జాతిని బట్టి మారిపోదుగా మనిషి ప్రాణం' అంటూ ఆలోచింపజేసేలా రాశారు. మానవతా స్ఫూర్తి మహిళ, అమ్మకోరిక, అమ్మరుణం తీర్చుకుందాం, మహిళను గౌరవించు, ఇదేనా మన స్వాతంత్ర్యం వంటి కవిల్లో మాతృస్వామ్యాన్ని గుర్తించి, గౌరవించాల్సిన నైతిక బాధ్యతను తెలియజేశారు. నాన్న గురించి చెబుతూ 'నువ్వు కోరకుండానే కరుణించే దైవం...నాన్నంటే నీ రెండో కంటిరెప్ప' అని అద్భుతంగా వర్ణించారు. 'నాన్నంటే ఒక కోట...కుటుంబానికి ఏకవ్యక్తి సైన్యం' అంటూ తండ్రి గొప్పదనాన్ని చాటిచెప్పారు.

విధ్వంసకర వాతావరణంలో, యుద్ధ బావుటాలు ఎగురవేస్తూ, అణుబాంబులు ప్రయోగిస్తున్న విషమ స్థితిని తన కవితల్లో ఎక్కు పెట్టారు. ఇలా ఈ కవితా సంపుటిలోని కవితలన్నీ సరళమైన శైలిలో, సొంపైన పదాల ఎంపికతో సాగే ఈ పుస్తకంలోని కవితలన్నీ వేటికవే ప్రత్యేకంగా నిలుస్తాయి. ప్రతి ఒక్కరూ చదవాల్సిన ఈ పుస్తకం అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉంది.



- డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, కవయిత్రి, కర్నూలు

అమ్మతత్వం



పచ్చడి మెతుకులైనా
పంచభక్షాలే కదా...
తినిపించే చేయి
అమ్మదైనప్పుడు...!

చక్రాల మధ్య నలిగి
తీపిని పంచే చెరు
కులా...
కష్టాల్లో నలుగుతూనే
అమృతత్వాన్నే ఆమె
పంచింది...!

వేళకు అన్నీ సమకూర్చే అమ్మే
మా యింట్లో పెద్ద
గడియారం...
కాలంతో పోటీ పడుతూ
గంటల నిముషాల
ముళ్లను దాటుకొని
పరుగులు తీసే
సెకండ్ల ముల్లులా
ఆమె విశ్రాంతి ఎరుగదు...!

ఎడతెరపి లేని వానలో
చిల్లుపడ్డ గుడిసెలో
తడవకుండా నేను నిద్రపోయాను
ఆ రాత్రంతా...అమ్మ ఒడి
నాకు గొడుగై నిలిచింది...!

నేను ఏడ్చిన ప్రతిసారీ
ఆమె కళ్లు ఎందుకో వర్షిస్తాయి...
దోగాడే వయసు నుంచి
నడయాడే దాకా
అన్నీ ఆమై నా వెంట నిలిచింది...!

అమ్మ ఇప్పుడింట్లో లేదు...
ఇంటి గూటిలో భద్రంగా దాచుకున్న
ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్
వాటి పక్కనే ఫ్రేముకట్టిన
పటంలో నవ్వుతున్న అమ్మ...!
ఆమె జ్ఞాపకాలు
నన్ను పలుకరిస్తుంటాయి...
నా జీవితానికి అమ్మతత్వం
బోధిస్తుంటాయి..!!



- ఎ. నాగాంజనేయులు, కర్నూలు



కవితలకు ఆహ్వానం

'యువకలం' శీర్షికకు యువకవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా... **'యువకలం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

మల్లన్న సేవలో ఏపీ చీఫ్ విప్

- ఘన స్వాగతం పలికిన ఆలయాధికారులు
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకపూజలు



ఏపి చీఫ్ విప్ కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న ఈవో

శ్రీశైలం,ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ ఆంజనేయులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి రాజగోపురం వద్ద దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, వేదపండితులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయులు కుటుంబ సభ్యులతో శ్రీమల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం, భ్రమరాం బదేవికి కుంకుమార్చన, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదండితులు, అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈవో ఎం.శ్రీనావాసరావు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

కీర్తి కిరీటంలో కళారత్నం

- విభిన్న పాత్రల్లో రాణిస్తున్న రాజారత్నం
- 300లకు పైగా నాటక ప్రదర్శనలు
- సంక్లిష్ట పాత్రల్లో తనదైన ముద్ర



గంభీరమైన పాత్రలో ఆయన ఇట్టే ఒదిగిపోతారు. బౌద్ధ భిక్షువు పాత్రలో లీనమైపోతారు. ఇక విశ్వామిత్ర గెటప్‌లో తనకు తానే సాటి. వీటికి తోడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకంలో తహసీల్దారుగా, గోసాయి వెంకన్నగా, ధర్మరాజు, పరశురాముడు, కర్ణుడు, అశ్వత్థామ ఇలా ఒక్కటేమిటో ఎన్నో.. ఎన్నెన్నో పాత్రలను అలవోకగా అలరించాడు. కర్నూలు టీజీవీ కళాక్షేత్రం కళా సౌరభంలో ఓ సభ్యుడిగా ఉంటూ తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను చాటుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడు వందలకు పైగా నాటక ప్రదర్శనలు చేసి, నేడు రాష్ట్రంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎమ్మిగనూరుకు చెందిన పి. రాజారత్నం వృత్తిరీత్యా మండల విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ పొందినా, కళాకారునిగా మాత్రం నేటికీ తనదైన ప్రతిభ చూపుతూ కర్నూలు కళామతల్లి కీర్తి ప్రతిష్టలను చాటిచెబుతున్నారు.

-కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):

తొలిప్రయత్నంలోనే...



1975లో ఎమ్మిగనూరులో ఆనాటి వార్డెన్ ఆశీర్వాదం సహకారంతో ఒక నాటక సమాజంలో చేరారు. ఓంకారయ్యస్వామి హార్మోనిస్టుగా పద్యాలకు ఓనమాలు దిద్దారు. అలా తొలిసారిగా గయోపాఖ్యానం నాటకం వేశాము. 1982లో ఆనాటి మహామహులైన ఏవీ సుబ్బారావు కృష్ణునిగా, దివంగత మహా కళాకారిణి నాగమణి అర్జునుడు, తుర్లపాటి రాధాకృష్ణమూర్తి గయుడిగా, నారదునిగా నేను నటించాము. వారి స్ఫూర్తితో అశ్వత్థామ, గయోపాఖ్యానం, శ్రీకృష్ణ తులాభారం తదితర నాటకాలు ఆడుతూ, ఎమ్మిగనూరు కళాసమితికి అధ్యక్షుడిగా పదేళ్లు పనిచేశారు. అనంతరం స్వయంగా శ్రీనీలకంఠేశ్వర కళాసమితిని స్థాపించి, నాటకాల ప్రదర్శన, కళాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు.



పి. రాజారత్నంను సత్కరిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, విద్యావేత్త జి. పుల్లయ్య



రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ నుంచి జ్ఞాపిక స్వీకరిస్తూ

బాల్యం.. విద్యా, ఉద్యోగ జీవితం

ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తొలిరోజుల్లో అప్పటి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పనిచేసిన వీ.ఎస్. సుందరం, జయమ్మలకు 1953 జూలై ఒకటిన పి.రాజారత్నం జన్మించారు. ఐదుగురు సంతానంలో ఆయన రెండో కుమారుడు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామం గూడూరు మండల కేంద్రంలోనే సాగింది. అక్కడే 1969లో నాటి హైస్కూల్ విద్య ఎస్ఎస్ఎల్‌సీ పూర్తి చేశారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల్లో 1970లో పీయూసీ, కర్నూలు ఉస్మానియా కళాశాల్లో 1974లో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం 1975-1976లలో బీఎడ్, 1983లో ఎంఏ నాగార్జున యూనివర్శిటీలో, అనంతరం అన్నామలై యూనివర్శిటీ నుంచీ ఎంఎడ్ చదివారు. 1973లో ఎమ్మిగనూరుకు చెందిన కదిరికోని గ్రేసమ్మతో వివాహం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అయిన ఆమె సహకారంతో నాటక రంగంలో ప్రోత్సాహం లభించింది. 1977 జనవరి 22న గోనెగండ్ల హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా ఉద్యోగం లభించింది. 2001లో మండల విద్యాశాఖ అధికారిగా అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పనిచేస్తూ, విద్యాభివృద్ధికి కృషిచేసి, ఎంఈఓగా 2012లో పదవీ విరమణ పొందారు.

మలుపు తిప్పిన టీజీవీ కళాక్షేత్రం

2005లో సత్య హరిశ్చంద్ర నాటకంలో విశ్వామిత్రుని పాత్రకు మంచి గుర్తింపు లభించింది. అలాగే 2008లో కర్నూలు చేరుకొని అక్కడి లలిత కళాసమితి (ప్రస్తుత టీజీవీ కళాక్షేత్రం)లో సభ్యునిగా చేరి, నాటక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. అదే ఏడాది నుంచి నంది నాటక పోటీలకు సిద్ధమయ్యారు. అదే రాజరత్నం జీవితాన్ని మలుపుతిప్పింది. లలిత కళా సమితి అధ్యక్షుడు, నాటక దర్శకుడు పత్తి ఓబులయ్య నిర్వహణలో వేసిన నంది నాటక పోటీల్లో అనేక బహుమతులు సాధించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకంలో గోసాయి వెంకన్న, తహసీల్దారు పాత్రలకు రాజారత్నంకు మంచి పేరు లభించింది. అలాగే శ్రీకృష్ణ రాయబారం నాటకంలో అశ్వత్థామ పాత్రకు రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. బభ్రువాహన విజయం, శ్రీకృష్ణాభిమన్యు (ధర్మరాజు పాత్ర), కర్ణార్జునీయం (పరశురాముని పాత్ర), ప్రమీలార్జున పరిణయం(ధర్మరాజు), శ్రీకృష్ణ కమలపాలిక (కర్ణపాత్ర), శ్రీకృష్ణ రాయబారం (అశ్వత్థామ)పాత్రల్లో నటించి మెప్పించారు.

వరించిన అవార్డులెన్నో...

2008లో రాష్ట్ర నాటకరంగ దినోత్సవం రోజున జిల్లా స్థాయి కందుకూరి పురస్కారం అందుకున్నారు. 2012లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో బభ్రువాహన విజయం నాటకానికి బంగారు నంది పురస్కారం లభించింది. 2013లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో శ్రీకృష్ణాభిమన్యుకు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన పురస్కారం లభించింది. 2015లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో కర్ణార్జునీయంకు తామ్ర నంది పురస్కారం అందుకున్నారు. 2016లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో ప్రమీలార్జున పరిణయంలో ఉత్తమ ద్వితీయ ప్రదర్శన పురస్కారం అందుకున్నారు. 2017లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో సైనా నరసింహారెడ్డికి ఉత్తమ ద్వితీయ ప్రదర్శన పురస్కారం. 2022లో ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యలచే సత్కారం అందుకున్నారు. 2024లో తిరుపతి అభినయ ఆర్ట్స్ వారి ఉత్తమ జ్యూరీ పురస్కారం అందుకున్నారు.



రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా సత్కారం

వైభవం.. అంజన్న రథోత్సవం



కన్నుల పండుగగా కల్లుబావిలో సాగుతున్న రథోత్సవం

కల్లుబావిలో కిక్కిరిసిన భక్తులు

ఆదోని, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమిని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని కల్లుబావి కాలనీలోని మణికుప ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ఆంజనేయస్వామి విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు తీసుకొచ్చిన నైవేద్యాన్ని స్వామి వారికి సమర్పించారు. స్వామివారి సన్నిధికి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన వేలాదిమంది భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది అంపయ్య పౌర్ణమి రోజున ఆంజనేయస్వామి వార్షికోత్సవం ప్రధాన అర్చకులచే ఆధ్వర్యంలో కల్లుబావి పుల్లారెడ్డి, పెద్దశివారెడ్డి, కంపాటి వీరారెడ్డి స్వగృహం నుంచి స్వామివారికి కుంభోత్సవం ద్వారా కల్లుబావి కాలనీ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా జై శ్రీరామ్, జై హనుమాన్ స్మరణతో మార్మోగింది. మణికూప ఆంజనేయస్వామి ప్రతిమకు మహా మంగళహారతి అనంతరం భక్తులచే ఘనంగా రథోత్సవం జరిపి, విచ్చేసిన వారికి స్వామి వారి దర్శనం కల్పించారు.



మణికూప ఆంజనేయస్వామి

మన నిర్మల నెంబర్ వన్..

- ఇంటర్ బైపీసీలో 966 మార్కులు
- అక్షరం వైపు నడిపించిన ఆంధ్రజ్యోతి
- కలెక్టర్ స్ఫూర్తినిచ్చారు.. ఐపీఎస్ కావడమే లక్ష్యం : నిర్మల



నిర్మలకు స్వీట్ తినిపిస్తున్న స్నేహితులు

ఆంధ్రజ్యోతి పాఠకులకు గుర్తుండే ఉంటుంది. రెండేళ్ల క్రితం నిర్మల అనే పదో తరగతి అమ్మాయి కథనం చదివే ఉంటారు. నిర్మల 10వ తరగతిలో పాఠశాల ఫస్ట్ వచ్చింది. పూట గడవడం కష్టంగా ఉన్న తల్లిదండ్రులు చదివించలేక పెళ్లి చేయాలనుకున్నారు. అప్పుడు 'ఆంధ్రజ్యోతి' జోక్యం చేసుకుంది. ఆ బాలిక గురించి ప్రచురించిన కథనం ఆమెను అక్షరం వైపు నడిపింది. ఆ తర్వాత అప్పటి కలెక్టర్ కొండంత అండగా నిలిచారు. ఆస్పరి కస్తూర్బా బాలికల విద్యాలయంలో చేర్పించారు. ఇప్పుడు నిర్మల ఇంటర్ ఫలితాల్లో జిల్లా నెంబరు వన్‌గా నిలిచింది.

ఆదోని రూరల్ ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబంలో జన్మించి.. 2021-22లో 10వ తరగతిలో 537 మార్కులు సాధించి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఏడాదిపాటు చదువుకు దూరమై కూలి పనులకెళ్లిన నిర్మల మళ్లీ చదువు కొనసాగించి ప్రస్తుతం ఇంటర్మీడియట్ బైపీసీ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన హనుమంతమ్మ, శీనప్పలకు నలుగురు కుమార్తెలు. ఇందులో చివరి కూతురు నిర్మల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. 10వ తరగతిలో 537 మార్కులు సాధించింది. కుటుంబ పేదరికం వల్ల తల్లిదండ్రులు చదువు మాన్పించి పొలంబాట పట్టించారు. ఓ సందర్భంలో ఎంపీడీవో గీతావాణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఇన్స్ ఎస్.ఐ విజయలక్ష్మిలతో తాను చదువుకొని పోలీసు అధికారిని అవుతానని కన్నీరు పెట్టింది. తన తల్లిదండ్రులకు చెప్పి తన చదువు కొనసాగేలా చూడమని అర్థించింది. బాలిక బలీయమైన విద్యా ఆకాంక్షను గుర్తించిన ఆంధ్రజ్యోతి.. ప్లీజ్ మా అమ్మకు మీరైనా చెప్పండి.. అని జూన్ 29వ తేదీన ఓ కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన అప్పటి కలెక్టర్ సృజన సంబంధిత అధికారులతో నిర్మలను తీసుకొని సాయంత్రంలోగా తన వద్దకు రావాలని ఆదేశించారు. కలెక్టర్ సృజన బాలికను అభినందించి, నేను నీకు అండగా ఉంటాను, ఎంతవరకు చదివితే చదివిస్తానని, ఆర్థిక సహాయం చేయడంతోపాటు ఆస్పరి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బైపీసీలో చేర్పించారు. నిర్మల కలెక్టర్ ఆశయాలను నిజం చేస్తూ, శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కులకు 966 మార్కులు సాధించింది. 26 కస్తూర్బా కాలేజీలలో 217మంది బైపీసీ విద్యార్థుల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొని జిల్లాలో టాప్-1 స్థానంలో నిలిచింది. మున్ముందు కూడ ఇదే స్ఫూర్తితో విద్యలో కొనసాగాలని నిర్మలను ఇతర బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ (జిసిడిఓ) అధికారి మేరీ స్నేహలత తెలిపారు.



విద్యార్థిని నిర్మల


ప్లీజ్.. మా అమ్మకు మీరైనా చెప్పండి

ఆంధ్రజ్యోతిలో 2023 జూన్‌లో ప్రచురించిన కథనం

ఆంధ్రజ్యోతికి జీవితాంతం రుణపడి ఉంటా: నిర్మల

చదువుకోవాలని ఉన్నా, తల్లిదండ్రులు అడ్డుపడ్డారు.... నాకు బాల్య వివాహం చేయడానికి సిద్ధమయ్యారు. రోజు వారి కూలీగా పొలం పనులకు వెళ్లేదాన్ని. నా స్నేహితులు కాలేజీకి వెళ్తుంటే వారిలో నేను లేను అని కుమిలిపోయేదాన్ని. ఒకరోజు మా ఇంటి వద్ద సామాన్లు శుభ్రం చేస్తుండగా, మా ఇంటి వద్దకొచ్చిన ఎస్.ఐ, తహసీల్దార్, ఎంపీడీ ఓలను వేడుకున్నా నేను ఎలాగైనా చదువుకుంటా.. మా అమ్మ, నాన్నలను ఒప్పించండని ఏడ్చాను. వారు సరే అని వెళ్లిపోయారు. కానీ మరుసటిరోజు ఆంధ్రజ్యోతి ప్లీజ్ మా అమ్మకు మీరైనా చెప్పండని కథనం ఇది చూసిన కలెక్టర్ సృజన నన్ను చేరదీసి ధైర్యం తోపాటు నాకు స్ఫూర్తినిచ్చారు. ఈరోజు ఇంటర్మీడియట్‌లో జిల్లా నెంబరు వన్‌గా మార్కులు సాధించడం ఎంతో గర్వకారణం. ఆంధ్రజ్యోతి వలనే నేను అక్షరం వైపు నడిచాను. నా జీవితాంతం ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాను. ఆంధ్రజ్యోతి నన్ను గుర్తించకలేకపోయి ఉంటే నా జీవితం వ్యర్థమయ్యేది.

కలెక్టర్ మేడం నమ్మకాన్ని వమ్ము చేయను

కలెక్టర్ సృజన మేడమ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను... ఖచ్చితంగా ఐపీఎస్ సాధించి కలెక్టర్ మేడమ్‌కు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా... ఐపీఎస్ అయి నేరాలు, బాల్య వివాహాలు, అవినీతిని నిర్మూలిస్తా. ఇంటర్మీడియట్‌లో నన్ను ఉపాధ్యాయులు తమ బిడ్డలా చూసుకున్నారు. ఏ రోజూ ఇబ్బందికి గురి చేయలేదు. హైదరాబాదులో డిగ్రీ విత్ సివిల్ కాలేజీలో జాయిన్ అవుతా.

'తిరుమల'పై అసత్యాలు తగవు

• వైసీపీ నేత భూమనపై టీడీపీ నేతల ఆగ్రహం



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమలలోని గోశాలపై చేస్తున్న అసత్య ప్రచారాలు తగవని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్యమతస్తుడైన ఆయన టీటీడీ చైర్మన్ హోదాలో తిరుమలను అపవిత్రం చేశాడన్నారు. శనివారం కర్నూలులోని జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ గతంలో చైర్మన్లుగా పనిచేసిన భూమన, వైవీ సుబ్బారెడ్డి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారన్నారు. ఇప్పుడు అనారోగ్యంతో రెండు గోవులు చనిపోతే దానికి కారణం తెలుగుదేశం పార్టీ అంటూ తప్పుడు ప్రచారాలు చేయడం, నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలకు సిగ్గు లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మన్ బేతం కృష్ణుడు, హనుమంతరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులు



శేషవస్త్రంతో సత్కరిస్తున్న ఈవో ఎం శ్రీనివాసరావు

శ్రీశైలం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శనివారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భార్గవ్ డి.కారియ, జస్టిస్ ఉమేష్ అమృతలాల్ త్రివేది దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులకు ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వీరికి వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో స్వామివార్ల శేషవస్త్రం అందజేసి సన్మానించారు.

బైక్ ఢీ.. ఒకరి మృతి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ-ఆదోని రహదారిలో రాత్రి 7.30 గంటలకు బైక్ ఢీ కొని ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన కురువ నవనయపాటి పని నిమ్మితం పత్తికొండకు వచ్చి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. చిన్నహుల్తి గ్రామ సమీపాన గుత్తి వద్ద పత్తికొండ పట్టణానికి చెందిన డీలర్ అంజనేయ కుమారుడు రమేష్ (42) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. చీకటిలో కనిపించక పోవడంతో బైక్ ఢీకొంది. దీంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న నవయనపాటికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించినవారు క్షతగాత్రుడిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు రమేష్‌కు తల్లిదండ్రులు ఇద్దరు ఇదివరకే మృతి చెందారు. మృతునికి వివాహం కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధింపులతో ఆత్మహత్య



లక్ష్మి (ఫైల్)

దేవనకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక కె.వెంకటాపురం గ్రామానికి చెందిన వివాహిత లక్ష్మి(25) శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన మేరకు.. వెంకటాపురం గ్రామానికి చెందిన మనోహర్ (చంటి)కి ఆరేళ్ల క్రితం కర్నూలుకు చెందిన మాదులు, లలిత దంపతుల కుమార్తె లక్ష్మితో ప్రేమ వివాహం జరిగింది. అయితే సజావుగా సాగుతున్న కాపురంలో భార్యాభర్త మధ్య కలహాలు మొదలయ్యాయి. దీతో భర్త వేధింపులు తాళలేక లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలికి మూడేళ్లలోపు పాప, బాబు ఉన్నారు.

ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి...



చిన్నమస్తాన్(ఫైల్)

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫస్టియర్ ఫెయిల్ కావడంతో విద్యార్థి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వివరాలు.. బండిఆత్మకూర్‌కు చెందిన పెద్దమౌలాలి కుమారుడు చిన్నమస్తాన్ నంద్యాలలోని ఓ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదివాడు. శనివారం వెలువడిన ఫలితాల్లో ఫెయిల్ అయ్యాడు. మనస్తాపానికి గురైన విద్యార్థి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది మహిళ..

ఓర్వకల్లు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండలంలోని శకునాలలో శనివారం చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన శీలం మాధవి(45) భర్త శీలం చిన్నరాజు తాగుడుకు బానిసయ్యాడు. కుటుంబాన్ని పట్టించుకునేవాడు కాదు. పలుమార్లు మద్యం మానమని మాధవి వారించినా భర్తలో మార్పు రాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొంది. స్థానికులు గమనించి భర్తకు సమాచారం ఇచ్చారు. అతడు హుటాహుటిన ఓర్వకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ మాధవి మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు సంతానం. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వీఆర్వోలపై కేసు నమోదు

కోడుమూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలో పనిచేస్తున్న ముగ్గురు వీఆర్వోలపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు తెలిపారు. వివరాలు.. కోడుమూరుకు చెందిన హైమావతి అనే మహిళను ఒక పొలం విషయంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్వో నారాయణ, పరమేష్, వెంకట్రాముడు వేధింపులకు గురిచేశారు. అలాగే రూ.లక్ష లంచంగా వసూలు చేశారు. ఈవిషయం బయటకు చెప్పవద్దని ఆమెను బెదిరించారు. శనివారం హైమావతి ముగ్గురు వీఆర్వోల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి కేసులో 9 మంది అరెస్ట్

కర్నూలు క్రైం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో త్రీటౌన్ పోలీసులు 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శేషయ్య తెలిపారు. సమాచారం మేరకు దాడులు నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న ఆదోనికి చెందిన సయ్యద్‌తో పాటు ఫిరోజ్, జానకీరాం, లోకేశ్, అనిల్, నవీన్, ఖాజా, శివ, పరశురాంను అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

బోధనాసుపత్రుల్లో క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్

• డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం

• 6వ రాష్ట్ర ఫోరెన్సిక్ వైద్యుల సదస్సు ప్రారంభం



సావనీర్‌ను విడుదల చేస్తున్న డీఎంఈ నరసింహం, వైద్యులు, ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతూ డీఎంఈ

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్ సేవలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం అన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీ న్యూలెక్చరర్ గ్యాలరీలో 6వ రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ వైద్యుల సదస్సును డీఎంఈ నరసింహం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్‌వోడీ ఆర్గనైజింగ్ చైర్మన్ సాయి సుధీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.బ్రహ్మాజీ మాస్టర్, ఆర్గనైజింగ్ కోశాధికారి వైకేసీ రంగయ్య జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో మెడికో లీగల్ డాక్యుమెంటేషన్ చాలా ముఖ్యమైందన్నారు. మిగిలిన డిపార్టుమెంటు కంటే ప్రాధాన్యం కలిగి ఉంటుందన్నారు. క్లీనికల్ ఫోరెన్సిక్ మెడిసిన్‌ను ఓపీ విభాగంలో చేర్పించడానికి ప్రభుత్వానికి నివేదించామని, అనుమతి లభించిన తర్వాత సేవలు ప్రారంభిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సీఎస్ కృష్ణప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొఫెసర్ వీర నాగిరెడ్డి, ఏపీఏఎఫ్ఎంటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, వివిధ రాష్ట్రాల నుంచి వైద్యులు పాల్గొన్నారు.

రియల్ హీరోలు ఫోరెన్సిక్ వైద్యులే

• ఎస్పీ విక్రాంత్ పాటిల్



నేర పరిశోధనలో రియల్ హీరోలు ఫోరెన్సిక్ మెడిసిన్ వైద్యులేనని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కొనియాడారు. రోడ్డు ప్రమాదాల కేసులు, వివాదాస్పద కేసుల విషయంలో వైద్యుల రిపోర్టుతోనే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. క్రైం కేసుల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేస్తున్నారని, బయటి సమాజానికి ఇది మాత్రమే కనిపిస్తుందని, తెర వెనుక మాత్రం ఫోరెన్సిక్ వైద్యులే ఉన్నారన్నారు. చాలా కేసుల్లో డాక్టర్ల పోస్టుమార్టం నివేదికల ఆధారంగా సాక్ష్యాలు లభిస్తాయని, అందుకే పోలీసులు ఫోరెన్సిక్ వైద్యుల మధ్య బంధం ఉందన్నారు.

భూమన ఆరోపణలు పచ్చి అబద్ధం

• గోవుల మృతిపై రాజకీయాలా..?
• గోశాలకు రండి వాస్తవాలు తేల్చుకుందాం
• లడ్డూను కల్తీ చేసిన వ్యక్తులు ఆరోపణలు చేయడం తగదు
• టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్



మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు మృతి చెందాయని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలు అని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని హుసేనాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోశాలకు భూమన కరుణాకర్‌రెడ్డి వస్తే వాస్తవాలను పరిశీలిస్తామని, ఎప్పుడు వచ్చేదీ ఆయన చెప్పాలని సవాల్ విసిరారు. టీటీడీని అప్రతిష్ట పాలు చేసేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను అయోమయంలో పడేవిధంగా మతాల మధ్య రెచ్చగొట్టేలా భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. గోశాలకు వెళ్లి రికార్డులను చూసి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో కొన్ని గోవులు మరణించిన మాట వాస్తవమేనని, ప్రతి గోశాలలోనూ ఇలాంటివి సాధారణంగా జరుగుతుంటాయని అన్నారు. గోశాలకు వస్తే వాస్తవాలు తెలుతాయన్నారు. వైసీపీ హయాంలో లడ్డూను కల్తీ చేసిన వాళ్లు కూడా ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో రూ.1100 కోట్లు టీటీడీ నిధులను దారి మళ్లించలేదా అని నిలదీశారు. 2015లో గోపూజ, గో తులాభారంకు తాము నాందీ పలికితే.. ఆ ప్రాజెక్టును పక్కన పెట్టించింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు కేవీ మధు, కాటినేని నారాయణ, వడ్డె నారాయణ, జయకృష్ణ, నాగరాజు, శేఖరప్ప, బజారు, వేణు, గువ్వ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్యులను ఆదుకుంటాం

• న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
• ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్యామ్‌సుందర్ గుప్త ప్రమాణం



ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్యామ్‌సుందర్ గుప్త

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటామని న్యాయ, మైనార్టీ శాఖమంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల అమ్మవారిశాలలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్త ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ రుణాల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తానన్నారు. ఉమ్మడి జిల్లాల ఎన్నికల అధికారి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగసత్యనారాయణ శ్యామ్‌సుందర్ గుప్తతో ప్రమాణ స్వీకారం చేయించారు. అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండే శ్యామ్‌సుందర్‌లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు ధనుంజయ, జిల్లా మాజీ అధ్యక్షులు భవనాశి నాగ మహేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీధర్ హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, రామశేషు, నెరవాటి సత్యనారాయణ, ఖండే ఆనంద్, బనగానపల్లె, ఆత్మకూరు, నందికొట్కూరు, శిరివెళ్ల, వెలుగోడు, బేతంచెర్ల, కొలనుభారతి, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ బీటీ నాయుడికి సన్మానం



కర్నూలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి ఏపీ శాసనమండలి సభ్యుడి (ఎమ్మెల్సీ)గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన బీటీ నాయుడును నేడు టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం (నేడు) సన్మానించనున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేస్తున్నారు. మంత్రులు టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి సహా కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు హాజరు కానున్నారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, యువనేత, మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడుగా ముద్ర వేసుకున్న బీటీ నాయుడికి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా రెండవ పర్యాయం అవకాశం ఇచ్చారు. ఈ నెల రెండో తేదిన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు బీటీ నాయుడు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వాస్తవంగా 8వ తేదిన సన్మాన కార్యక్రమం నిర్వహించాల్సి ఉండింది. వివిధ కారణాలు వల్ల ఆదివారం నాటికి వాయిదా పడింది.

మద్యపానం నుంచి విముక్తి పొందండి

• ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు



మాట్లాడుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మద్యపాన వ్యసనం నుంచి విముక్తి పొందాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రావిపాటి హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిష నర్ కార్యాలయంలో అనంత ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్, ఆల్కాహాల్ అనామలీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మద్యపాన వ్యవసనం వల్ల దుష్పరిణామాలు, దాని వల్ల సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన సదస్సుకు సూపరింటెండెంట్ పి. సుధీర్ బాబుతో కలిసి హాజరయ్యారు. ఎక్సైజ్ శాఖ డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి వారికి వ్యసన విముక్తికై అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రాజేఖర్ గౌడ్, రామక్రిష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అర్హులకు పదోన్నతి కల్పించాలి

• ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య
• సిబ్బందికి కొత్త కంప్యూటర్లు ఇవ్వాలి: జోనల్ కార్యదర్శి రాజశేఖర్



మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య

కర్నూలు రూరల్ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో అర్హులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీవీ నరసయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కర్నూలులోని ఏఐటీ యూసీ కార్యాలయంలో ఈయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, ఏవీరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశానికి నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. 2017నుంచి పెండింగ్‌లో ఉన్న ఆర్‌పీఎస్ అరియర్స్ పూర్తిగా చెల్లింపులు చేయించిన ఎండీకి వారు అభినందనలు తెలిపారు. 24 గంటలు పనిచేయడంతో ప్రతి ఏడాది దాదాపు 300మంది ఆర్టీసీ కార్మికులు అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ఆర్టీసీ ప్రత్యేక అనుమ తులిచ్చి పాత పద్ధతిలోనే వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శులు మద్దిలేటి, మజీద్ మాట్లాడుతూ ఆర్టీసీలో వివిధ క్యాటగిరిలో ఉన్న సుమారు పదివేల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జోనల్ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థలో ఏడీ, పీడీ, ఎస్‌పీడీ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కొత్త కంప్యూటర్‌లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ఏ.భాష, ట్రెజరర్ ముత్యాలరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా సుంకులా పరమేశ్వరి రథోత్సవం


రథోత్సవానికి హాజరైన భక్తులు

గూడూరు, ఏప్రిల్ 12: మండలంలోని కె.నాగులాపురం గ్రామంలో సుంకులాపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు అమ్మ వారికి అభిషేకం, మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. సుంకులాపరమేశ్వరి అమ్మవారిని ఆలయ నిర్మాణ దాత రాజ్ కుమార్ దర్శించుకుని పూజలు చేశారు. అదేవిధంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతకు ముందు అమ్మవారి ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఆలయ ఈవో బీవీ నరసయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు జె సురేష్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


రథోత్సవంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే దస్తగిరి

శతాబ్ది బ్రహ్మోత్సవాలు ప్రారంభం


మాట్లాడుతున్న టీజీ వెంకటేశ్

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పాతనగరంలోని వన్‌టౌన్ పేట శ్రీరామాలయంలో శతాబ్ది బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. చైత్ర శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం వేకువ జామున స్వామి, అమ్మవార్లకు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, విశేష పుష్పాలంకరణ సేవ, బ్రహ్మోత్సవ హోమం, ధ్వజారోహణం, పుణ్యాహవాచనం తదితర కార్యక్రమాలను సుధా పండితుడు, కడప ఉత్తరాది మఠాధికారి పండిత విద్యానిధి ఆచార్య శాస్త్రోక్తంగా చేపట్టారు. అలాగే ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పవమాన హోమం, మహా నైవేద్యం, అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. హనుమద్ వాహన రథంపై సీతారామ లక్ష్మణ సహితంగా పాతనగరం వీధుల్లో విహరించారు. అనంతరం సూర్యకళా కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి, రామావదూత భజన మండలి ఆధ్వర్యంలో అఖండ శ్రీరామ భజనలు భక్తులను అలరింపజేశాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో దినేష్ చౌదరి, ప్రధాన అర్చకులు మాళిగి హనుమేషాచార్యులు, మాళిగి అనంత రాఘవేంద్ర మూర్తి, మాళిగి భానుప్రకాశ్, సత్యప్రియ తీర్థ, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిలుకూరు ప్రభాకర్, నందకిషోర్ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సంకల్‌బాగ్‌లో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాల్లో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజాలు చేశారు. టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ పవిత్ర తుంగభద్ర నది తీరంలో ఈ ఆలయాన్ని నిర్మించడం తమ అదృష్టమన్నారు. ఈ ప్రాంతం ఎంతో పవిత్రమైనదని, విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సుదర్శన పీఠం ఏర్పాటు చేస్తున్నప్పుడు గరుడ పక్షి పలుమార్లు ప్రదక్షిణ చేసిందన్నారు. భద్రాచలంలో ఉన్న ఏకశిలా సీతారాముల విగ్రహం ఎలా ఉంటుందో అలాంటి విగ్రహాన్ని ఇక్కడ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కూష్మాండ బలిప్రదానం, మహా మంగళహారతి, కలశ ఉద్వాసన, వేద ఆశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. టీజీ శివరాజ్, కూసుపాటి శ్యామ సుందర్, విఠల్ శెట్టి, డీవీ రమణ, జగన్ పాల్గొన్నారు.

ప్రేరణ ఇచ్చే పుస్తకాలు అవసరం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ బాలల కథ రచయిత డాక్టర్ ఎం. హరికిషన్, సాహితీవేత్తలు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జీవితానికి గొప్ప ప్రేరణ ఇచ్చే పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదవాలని డాక్టర్ ఎం. హరికిషన్ అన్నారు. శనివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో, దేవి ప్రసన్న సాహితీ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ స్వరూప్ సిన్హా రాసిన 'పుస్తకం నా నేస్తం' కవితా సంకలనం ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఎం. హరికిషన్ మాట్లాడుతూ ఆధునిక జీవితంలో సాహిత్యం దూరం అయిపోతోందని, సాంఘిక మాధ్యమాల ప్రభావం పిల్లల నుంచీ పెద్దల వరకు తీవ్ర ప్రభావితం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మంచి పుస్తకం చదివితే వచ్చే సంతృప్తి వేరే ఇతర వ్యాపకాలతో రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త దివంగత రచయిత వియోగికి నివాళులు అర్పించారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలో పాత కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్లు కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వినోదాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశ రుసుం రూ.20, 60 రోజుల పాటు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పార్కింగ్ అస్తవ్యస్తం

- ఎక్కడి పడితే అక్కడ వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు
- అంబులెన్స్‌లకు సైతం అంతరాయం

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పార్కింగ్ అస్తవ్యస్తంగా తయారైంది. ఆసుపత్రిలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేయడంతో రోగులకు ఇబ్బందిగా మారింది. ఆస్పత్రికి ప్రతిరోజు ఓపీకి 3వేల మంది రోగులు వస్తుంటారు. అలాగే 1500 మంది అడ్మిషన్ రోగులు ఉంటారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపీ, రోగుల రద్దీ ఉంటుంది. ముఖ్యంగా క్యాజువాల్టీ, ఏఎంసీ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు, సాధారణ ఓపీ కేంద్రాలు, ఓపీ టికెట్ కేంద్రాలు ఉండటం వల్ల క్యాజువాల్టీ ఎదుట ద్విచక్రవాహనాలు అడ్డదిడ్డంగా ఆపుతుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. క్యాజువాల్టీ ఎదుట వాహనాలను నిలుపుతుండటంపై సెక్యూరిటీ సిబ్బందితో తరుచూ వాగ్వాదం చోటుచేసుకుంటుంది.

రహదారికి ఇరువైపులా వాహనాలు

క్యాజువాల్టీ, మెడిసిన్, ఆర్థో, సర్జరీ, ఈఎన్‌టీ, స్కిన్, మానసిక, డెంటల్, ఓపీ కేంద్రాలు, జీవనాధార మందుల షాపు, ఆసుపత్రి


క్యాజువాల్టీ వద్ద నిలిపిన వాహనాలు


ఆస్పత్రి ఆవరణలో అస్తవ్యస్తంగా నిలిపిన వాహనాలు

పరిపాలన విభాగం ఎదుట ప్రతిరోజు రోగులతో కిటకిటలాడుతుంటాయి. ప్రతి సోమ, మంగళ, బుధ, శుక్రవారాల్లో రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆసుపత్రి ఆవరణలో ఓపీడీ బ్లాక్ నిర్మాణాలు చేపట్టకముందు వెనుక భాగంలోని కాళీ స్థలంలో ప్రజలు తమ ద్విచక్రవాహనాలు, ఆటోలు నిలిపివేసేవారు. ప్రస్తుతం ఓపీడీ బ్లాక్ నిర్మిస్తుండటంతో వెనుక స్థలం లేకుండా పోయింది. దీంతో క్యాజువాల్టీ, జీవనాధారషాపు ఎదుట రహదారులకు ఇరువైపులా వాహనాలు ఆపుతున్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వాహనాల రాకపోకలతో తీవ్రమైన రద్దీ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది నియంత్రించలేకపోతున్నారు.

ఎనిమిదేళ్లుగా పార్కింగ్ టెండరు లేదు

ఎనిమిదేళ్లుగా ఆస్పత్రిలో పార్కింగ్‌కు అధికారులు స్థలం చూపెట్టడం లేదు. గతంలో సైకిల్ స్టాండ్ పేరుతో టెండర్లు నిర్వహించి నెలకు రూ.30వేల దాకా ఆసుపత్రి హెచ్‌డీఎస్‌కు జమ అయ్యేది. టెండరు కాంట్రాక్టరు తన సిబ్బందితో వాహనాలను ఒక క్రమబద్ధీకరించి ట్రాఫిక్‌ను నియంత్రించేవారు. ఆరేళ్ల క్రితం సైకిల్ స్టాండ్ టెండరుకు వెళ్లాలన్నా ఓ మాజీ ప్రజాప్రతినిధి అడ్డు చెప్పడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. సోమవారం జరిగే ఆసుపత్రి అభివృద్ధి కమిటీలోనైనా పార్కింగ్ సమస్య పరిష్కారం అవుతుందో లేదో వేచి చూడాలి.

బాలానందన్ కార్మిక వర్గానికి ఆదర్శం

సీఐటీయూ రాష్ట్ర నాయకుడు ఎంఏ గఫూర్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): బాలానందన్ కార్మికవర్గ ప్రయోజనాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఉత్తమ కమ్యూనిస్టు అని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ అన్నారు. శనివారం కొత్తబస్టాండు వద్ద ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో సీఐటీయూ ప్రాంతీయ వర్క్‌షాపు ప్రారంభానికి ఉమ్మడి కర్నూలు జిల్లా సీఐటీయూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాలానందనన్ శతజయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ బాలానందన్ సీఐటీయూకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాదాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, కడప జిల్లా కార్యదర్శి మనోహర్, నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగమణి, సత్యసాయి జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

పుల్లయ్య చౌదరి నియామకంపై హర్షం


పుల్లయ్య చౌదరిని సన్మానిస్తున్న తిక్కారెడ్డి, బీటీ నాయుడు, సోమిశెట్టి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చెర్ల కొత్తూరు పుల్లయ్య చౌదరి నియామకంపై జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు వి.హనుమంతరావు చౌదరి హర్షం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయనను శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్, ఎల్లమ్మ ఆలయం మాజీ చైర్మన్ బేతం కృష్ణుడు, ధరూర్ జేమ్స్, నంద్యాల నాగేంద్ర, షేక్షావలి పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లును బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వక్ఫ్ బోర్డు జేఏసీ కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహ్మద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ, ఇన్సాఫ్ కమిటీల ఆధ్వర్యంలో సీపీఐ నగర కార్య వర్గసభ్యుడు బీసన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా సయ్యద్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై ఉక్కు పాదం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ రాజ్యంలో లౌకిక రాజ్యానికి తూట్లు పడుతున్నాయన్నారు. భారత రాజ్యాంగంలో మతపరమైన ఆస్తులు, భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇప్పటికే వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారని గుర్తు చేశారు. కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామక్రిష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గసభ్యులు కుమార్, ఈశ్వర్, ఇన్సాఫ్ నాయకులు అన్వర్ బాషా పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల పరిశీలన

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలను టీడీపీ మైనార్టీ విభాగం ఆర్గనైజింగ్ సెక్ర టరీ మన్సూర్ ఆలీఖాన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ డైరెక్టర్ నారాయన్ భరత్ గుప్తా ఆదేశాలను డిగ్రీ కళాశాల అధికారులు స్పందించి అవసరమైన ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని కోరారు. 2019లో అప్పటి సీఎంగా చంద్రబాబు నాయుడు కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని, నిర్వహణకు సంబంధించి భవన కొరత ఉండటంతో ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేశారని, కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వర్సిటీ భవన నిర్మాణాల పనులు నిలిచిపోయాయని, పైగా ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని అన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు విషయాన్ని మంత్రి టీజీ భరత్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఈ ప్రక్రి యను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థు లకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్బాస్, నౌషాద్, రబ్బానీ, రమీజ్, ఇబ్రహిం పాల్గొన్నారు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే


క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

ఓర్వకల్లు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి-40పై కాల్వబుగ్గ సమీపంలో శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. కాల్వబుగ్గకు వెళ్తున్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ సంఘటనా స్థలాన్ని చూసి అక్కడికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం 108లో వారిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసు పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈ ప్రమాదంలో రాములమ్మ మరో యువకుడికి గాయలయ్యాయి. క్షతగాత్రులను ఈఎంటీ మహేష్‌బాబు, పైలట్ సురేంద్ర కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

గూడూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కౌలు రైతు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన మేరకు.. కర్నూలు మండలం రేమట గ్రామానికి చెందిన కౌలు రైతు లక్ష్మన్న మూడు ఎకరాల ఇరవై ఎనిమిది సెంట్ల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం చేస్తున్నాడు. అయితే గత మూడేళ్ల నుంచి వేసిన పంటలు సరిగ్గా పంటక పోవడంతో దాదాపు రూ.6.50 లక్షలు అప్పులు చేశాడు. అయితే వేసిన పంటలు పండక పోవడం, చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాక ఈనెల 10వ తేదీన గూడూరు - రేమట రహదారిలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

పార్కు నిర్మాణాన్ని నిలిపివేయాలి: సీపీఎం

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న పార్కు నిర్మాణాన్ని నిలిపివేయాలని సీపీఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం నాయకులు పార్కు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నగరంలో హంద్రీ నది ప్రవహిస్తున్న స్థలాన్ని ఆక్రమించి పార్కు నిర్మాణం చేపడతామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. థియేటర్ ఎదుట దుర్వాసన వెదజల్లుతోందని, అక్కడ పార్కు నిర్మించడం అంటే ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. పార్కు నిర్మాణానికి జలమండలి శాఖ అనుమతి ఉందా లేదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గసభ్యుడు ఎస్ఎండీ షరీఫ్, రామకృష్ణ, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

స్టేట్‌క్యాన్సర్ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సేవలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సేవలను అందించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం క్యాన్సర్ హాస్పిటల్‌ను ఆయన తనిఖీ చేశారు. రూ.36కోట్లతో ఏర్పాటు చేసిన లినియర్ యాక్సిలేటర్ మిషనర్ రూ.7 కోట్ల విలువైన సిటీ సిమిలేటర్ యంత్రాన్ని డీఎంఈ పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్లు, వార్డులను సందర్శించారు. అనంతరం ఈనెల 19వ తేదీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు వస్తున్నారన్నారు. కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, సీఎస్ఆర్ఎంవో బీవీ రావు, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రకాష్, సీఎస్ఆర్ఎంవో బి.హేమ నళిని, వైద్యులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను రూ.5.5 కోట్లు వసూలు

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నూతన ఆర్థిక సంవత్సర ఆరంభ నెల ఏప్రిల్‌లో ఇప్పటికే ఆస్తి పన్ను రూ.5.5. కోట్లు వసూలు అయినట్లు కార్పొరేషన్ మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. శనివారం ఆయన కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వడ్డీ రాయితీ, 2025-26 ఆర్థిక సంవత్సర పన్ను చెల్లింపుదారులకు 5 శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. ఏప్రిల్ 30 వరకే ఈ అవకాశం ఉంటుందన్నారు. సెలవు దినాల్లో కూడా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 వరకు పన్నులు చెల్లించవచ్చన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ రామక్రిష్ణ, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ


నారాయణ కళాశాల డీజీఎం గోవర్ధన్‌రెడ్డితో విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపీసీలో షేక్ జోహా 990/1000, బి.గోపినాథ్ 990, పి.హరిణి 989, బి.స్పందన 989, చరణ్ కుమార్ 989 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీలో డి.అఖిల 989/1000, దీపిక 988, అనన్య 988, నాజ్మిన్ ఫజుల్ 988 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో ఎస్.శివచక్రధర్ 467/470, ప్రణతి 466, రూప పటేల్ 466 మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీలో సహారా 436/440, సరియు 436, సతీష్ రెడ్డి 435, కే.అభినయ్ 435 మార్కులతోపాటు మరెంతో మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల డీజీఎం గోవర్ధన్ రెడ్డి తెలిపారు. డీన్లు కే.ఆంజనేయ రెడ్డి, సి.విశ్వనాథరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కే.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కళాశాల డీన్ బాలాజీ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ఏజీఎం మురళీకృష్ణ శనివారం తెలిపారు. ఎంపీసీ సీనియర్ విభాగంలో ఎం.లహరి 991/1000, ఎం.అప్రసనా 990, సీనియర్ బైపీసీలో ఎస్ఎన్ హర్షిత యాదవ్ 988 మార్కులు, మౌనిక జాదవ్ 988 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో డి.గౌరి ప్రశాంత్ 466/470, జి. లావణ్య 466, ఎస్.దేవ హర్షిణిరెడ్డి 466 మార్కులు, జూనియర్ బైపీసీలో కే. భావన 436/ 440, జ్వలిత 430 మార్కులు సాధించారనీ ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. కళాశాల డీన్స్ బాలాజీ, సరళ, కళ్యాణ్‌బాబు, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్ర విద్యార్థుల ప్రభంజనం


ప్రతిభ కనబర్చిన విద్యార్థినులతో రవీంద్ర కళాశాల వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య, అకడమిక్ అడ్వైజర్ డా.మమత మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడమే కాక.. జిల్లా స్థాయిలో రవీంద్ర కళాశాలను ప్రథమ స్థానంలో నిలిపిన కే.రాజేశ్వరిని అభినందించారు. రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జీవీ ఎం మోహన్ కుమార్ వైస్ చైర్మన్ జి.వంశీధర్, కళాశాల కోఆర్డినేటర్ సురేంద్రనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కర్నూలు పాతనగరం వాసవి జూనియర్ కళాశాల విద్యార్థిని బోయ సింధూజ సీఈసీ విభాగంలో 469/500 మార్కులు సాధించింది. సింధూజను కళాశాల యజమాన్యం సోమిశెట్టి వెంకట్రామయ్య, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ కళాశాలలో 81.9 శాతం ఉత్తీర్ణత

- ప్రథమ ఏడాది 70 శాతం పాస్


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పద్మావతి

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కోడుమూరు జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాల నుంచి మొత్తం 61 మంది విద్యార్థులకు గాను 50 మంది పాస్ అయ్యారు. కళాశాలలో 81.9 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఎంపీసీ నుంచి 17కి, అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దూదేకుల షమీనా 982 మార్కులు, బైపీసీలో లలిత 957, సీఈసీలో సుభానా 696, హెచ్ఈసీలో కౌసల్య 618 మార్కులు సాధించారు. మొదటి ఏడాదిలో ఎంపీసీ విద్యార్థి కుమ్మరి మంజునాథ్ 440, బైపీసీలో శిరీష 393, గౌతమ్ క్రిష్ణ 390 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మావతి అభినందించారు.

గూడూరు: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు 45 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 81.25శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమణ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 71 మంది విద్యార్థులకు గాను 32 మంది ఉత్తీర్ణులయ్యారని, ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 48 మంది విద్యార్థులకు గాను 39 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

కేవీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు..

కోడుమూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కేవీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో ఎం.రవితేజ 981 మార్కులు, బైపీసీలో ప్రియాంక 978 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సి పాల్ గోట్ల శేఖర్ తెలిపారు. అలాగే సెకండియర్ ఎంపీసీలో సి.శృతి 966, కోమలి 928, బాబా ఫక్రుద్దీన్ 873, బైపీసీలో సునీత 884, మౌనిక 830, రమ్యశ్రీ 827, నవీన్ 824, షరీపాబీ 810 మార్కులు సాధించారన్నారు. సీఈసీలో అభిమన్యుడు 744, ఎంపీసీ మొదటి సంవత్సరంలో శ్రావణి 436 మార్కులు సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న కేవీఆర్ కళాశాల యాజమాన్యం

గంగా భవానికి పల్లకి సేవ

ఆదోని టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గంగా భవాని ఆలయంలో శనివారం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉద యం క్షీరాభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి గంగాదేవి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, బ్యాంకు వీరేష్, ఆటో వెంకటేష్, రామ్‌నెట్ కామ్ వినయ్, రాయచూర్ నాగేష్, నారాయణ, దీపక్, ఈరన్న, రాజశేఖర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

మద్దికెర, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి సూచించారు. శనివారం ఎం.అగ్రహారం గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే గర్భిణులు, బాలింతలకు, చిన్నపిల్లలకు, కిశోరబాలికలకు పౌష్టికాహారం సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు. అలాగే ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలు తెరవాలన్నారు.

పార్థసారథీ.. నోరు అదుపులో పెట్టుకో..

- వైసీపీ నాయకుల హెచ్చరిక


మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయుడు

ఆలూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి నోరు అదుపులో పెట్టుకోవాలని వైసీపీ కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయుడు హెచ్చరించారు. శనివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్నూలు డీఆర్‌సీ సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి నీటి సమస్యను ప్రస్తావిస్తుండగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నాని ఆరోపించారు. అధికార అహంకారంతో మా నాయకుడి గురించి మాట్లాడితే ఊరుకోమన్నారు. వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ నాయకులు అరికెర వీరేష్, వరుణ్, రాజు, వీరేష్, రాజశేఖర్, నాగేంద్ర తిక్క స్వామి పాల్గొన్నారు.

పీఆర్ విభాగం ఉపాధ్యక్షుడిగా ఓబులేసు



చిప్పగిరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం ఉపాధ్యక్షుడిగా బెలడోన ఓబులేసు నియమితుల య్యారు. ఓబులేష్ మాట్లాడుతూ ఆలూరు అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే విరుపాక్షికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు నాగప్ప, పెద్దపెద్దయ్య, మల్లికార్జున, లోకనాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానివ్వం


తాగునీరు వదులుతున్న సర్పంచ్ విజయుడు

మద్దికెర, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో తాగునీటి సమస్య రానివ్వమని, ట్యాంకర్ల సరఫరా చేస్తున్నామని సర్పంచ్ బురుజుల విజయుడు, పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ పక్కీరప్ప అన్నారు. శనివారం పక్కీరప్ప స్వామి ఆలయంలో తాగునీటిని అందించారు. ప్రతిరోజు నాలుగు ట్యాంకర్ల ద్వారా నీరు వదులుతున్నామనీ తెలిపారు. సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు వదులుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, రేవప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తోడేళ్లు


ట్రాక్టర్లతో ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులు

- ఉచితం పేరుతో అడ్డగోలు దోపిడీ
- ఉనికి కోల్పోతున్న వేదవతి

హాలహర్వి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక పేరుతో ఇసుక దోపిడీ చేస్తున్నారు. వేదవతి నదిలో అక్రమార్కులు తెగడ్డారు. ఇంత జరుగుతున్నా నిఘా ఉంచాల్సిన ఆధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని జే హోసల్లి, గూళ్యం, సిద్ధాపురం గ్రామాల్లో వేదవతి ఆనవాలు కల్పోయే ప్రమాదం ఉంది. నది నుంచి ఇసుక తరలించేందుకు అనుమతి లేకపోయినా ఆలూరు, చిప్పగిరి, మండలాల నుంచి భారీగా ట్రాక్టర్లలో ఇసుకను తరలించేస్తున్నారు. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

- ఈ విషయాన్ని తహసీల్దార్ నజీమా భాను దృష్టికి తీసుకెళ్లగా వేదవతి నంది నుంచి ఇసుక తరలించడానికి అనుమతి లేదన్నారు. ఎవరైనా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం


పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. ఈనెల 19న ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న జాబమేళా పోస్టర్లను శనివారం క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. నిరుద్యోగ యువతీ, యువకుల కోసం నైపుణ్య అభివృద్ధి సంస్థ జాబ్ మేళాను నిర్వహిస్తుందన్నారు. ఈ జాబ్ మేళాలో 13 బహుళ జాతి కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎంబీఏ పూర్తి చేసిన యువతీ, యువకులు పాల్గొనాలని సూచించారు. వివరాలకు ఆనంద్ కుమార్ జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి 9177413642, 9703993995 నెంబర్లకు సంప్రదించాల కోరారు.

వివాహిత ఆత్మహత్య

వెల్దుర్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక వివాహిత పేడరంగు తాగి మృతిచెందింది. వివరాల మేరకు.. మండలంలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన వడ్డె శ్రీలేఖ(22) కడుపునొప్పితో బాధడుతూ శనివారం ఉదయం పేడరంగు తాగింది. కుటుంబ సభ్యులు వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

దేవనకొండలో వర్షం

దేవనకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. మండలంలోని బేతపల్లి, బంటుపల్లి, కె.వెంకటాపురం, నల్లచెలిమల, దేవనకొండ, తదితర గ్రామాల్లో ఈదరు గాలులతో కుడిన వర్షం కురిసింది.

కమనీయం.. రథోత్సవం


హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామంలో రథోత్సవం

హొళగుంద, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గజ్జెహళ్లి గ్రామంలో పోతు లింగేశ్వర స్వామి జాతర సందర్భంగా రథోత్సవం కన్నుల పండుగగా సాగినట్లు గ్రామస్తులు గురిమల్ల, పూజారి పోతురాజు, వడ్డే విశ్వనాథ్ శనివారం తెలిపారు. సాయంత్రం ఆరు గంటల 30 నిమిషాలకు భక్తుల కోలాహలం మధ్య రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. కర్ణాటకు నుంచే కాక తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకు న్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా సోమేశ్వర స్వామి రథోత్సవం

ఆలూరు రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలో కొండపై సోమేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. సీఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సై మహబూబ్, బాషా బందోబస్తు ఏర్పాటు చేశారు.

బలుగోటేశ్వర స్వామి రథోత్సవం

హాలహర్వి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విరుపాపురం గ్రామంలోని బలుగోటేశ్వర స్వామి రథోత్సవం శనివారం నిర్వహించారు. స్వామివారిని పూలతో అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య అభిషేకం, గంగపూజ చేశారు. సాయంత్రం 6 గంటలకు అర్చకులు రథచక్రాలకు పూజలు నిర్వహించిన అనంతరం రథాన్ని ముందుకు కదిపారు.

హొళగుందలో హనుమాన్ శోభాయాత్ర


కాషాయ వర్ణంగా మారిన హనుమాన్ శోభయాత్ర ర్యాలీ

హొళగుంద, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక బాల అంజనేయస్వామి ఆలయం నుంచి హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. హొళగుందలోని కోటవీధి నుంచి పెద్ద మజీద్, బస్టాండ్, వాల్మీకి సర్కిల్ మీదుగా భక్తుల కోలాహలం నడుమ శోభాయాత్ర సాగింది. గొరవయ్యల నృత్యం, హనుమాన్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నలిచింది. పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఐదు మంది సీఐలు, ఏడు మంది ఎస్సైలు, 122 మంది పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీరా వీరేష్, టీడీపీ కన్వీనర్ తిప్పయ్య, టీడీపీ మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, జాంటీ వీరేష్, బిస్వాస్, చిందానంద, ఈడిగ నరసింహ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

వెల్దుర్తి: మండంలోని గోవర్ధనగిరి గ్రామంలో ముక్కంటీశ్వరస్వామి కల్యాణం, రథోత్సవం శనివారం నిర్వహించారు. పూజారి బద్దెల పుల్లయ్య ఆధ్వర్యంలో ఉదయం రుద్రాభిషేకం, పల్లికిసేవ, పుర్ణాహుతి నిర్వహించారు. అలాగే ఆదివారం న్యూ కేటగిరీ ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. రూ.50వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి

హాలహర్వి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చత్రగుడిలో హనుమాన్ జయంతి నిర్వహించారు. విగ్రహాన్ని పూలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. మొక్కుబడులు తీర్చుకునేందుకు తరలివచ్చారు.

ఆలూరు రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హత్తిబెళగల్, మొలగవల్లి, ఆలూరు పెద్దహోతూరు, హులేబీడు, కురకుంద, అరికెర తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మునిసిపల్ క్రీడా మైదానంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆంజనేయులు సాయిరాం, ఎంఎండీ ఆసిన్ బాషా, సహారా బాలస్వామి, గిడ్డయ్య, కృష్ణమోహన్, రంగస్వామి, వీరేష్ ఉన్నారు.

'కౌన్సిలర్లను నిలదీయండి'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా పార్థసారథి

ఆదోని టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): డబ్బులు ముట్టినట్లు వచ్చిన ఆరోపణలపై కౌన్సిలర్లను వార్డు ప్రజలు నిలదీయాలని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ చైర్‌పర్సన్ శాంత 15రోజుల పాటు దీక్ష చేసినా వైసీపీ నాయకులు ఎవ్వరూ స్పందించకపోవడం దారుణమని అన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలను చేపట్టిన 9 నెలల్లో రు.4.కోట్ల నిధులను తీసుకొస్తే, వైసీపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాలకు హాజరు కాకుండా, అభివృద్ధిని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధిని మరిచి చైర్ పర్సన్‌ను పదవి నుంచి దించటమే టార్గెట్‌గా వ్యవహరించడాన్ని విమర్శించారు. మరుగుదొడ్ల అవినీతిపై ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకుంటారా అని ప్రశించారు. బీజేపీ నాయకులు విట్టా రమేష్, కునిగిరి నిలకంఠ, శ్రీ రాములు, మరియాని చెన్న బసప్ప, నాగరాజ్ గౌడ్, ఉపేంద్ర, మల్లిక, చంద్రన్న, మధుసూదన్ శర్మ పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాల్లో ఉండండి

తుగ్గలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తహసీల్దార్ రమాదేవి సూచించారు. శనివారం వర్షసూచన ఉన్నప్పుడు ముందుగానే ఇళ్లకు చేరుకోవాలని, గొర్రెల కాపరులు, రైతులు విద్యుత్ స్థంబాలు, చెట్ల కింద ఉండవద్దన్నారు. విపత్తు శాఖ నుంచి సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు వస్తున్నాయని గమనించాలని కోరారు.

ఇంటర్‌లో ప్రతిభ


త్రిష (975)

పత్తికొండ, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ గురుకులం విద్యార్థినులు మల్లిక (ఎంపీసీ) 983, త్రిష (బైపీసీ) 975 మార్కులతో టాపర్లుగా నిలిచారు. కళాశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటిసంవత్సరం 42 శాతం, ద్వితీయ సంవత్సరం 65శాతం ఉత్తీర్ణత సాధించింది. ఎంపీసీలో బార్గవి 454 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మోడల్ పాఠశాల ప్రథమ సంవత్సరం 43శాతం, ద్వితీయ సంవత్సరం 64 శాతం ఉత్తీర్ణత, కస్తూర్బాలో ప్రథమ సంవత్సరం 76శాతం, ద్వితీయసంవత్సరం 93శాతం ఉత్తీర్ణత సాధించింది.

'ఇది రైతు ప్రభుత్వం'

మద్దికెర, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు మండలంగా ప్రకటించి పంట నష్టం కూడా అందజేశారని, ఎమ్మెల్యే శ్యాంబాబు నాయత్వంలోప్రతి సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. మద్దికెర నుంచి బురుజులకు రూ.5 కోట్లతో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు నష్టపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మీసేవా భీమ్ రాజు, సతీష్ కుమార్ ఉన్నారు.

రీ సర్వేకు సహకరించాలి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నలకదొడ్డి గ్రామంలో చేయనున్న రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ రమేష్ కోరారు. శనివారం గ్రామంలో రీసర్వేను రెవెన్యూ ప్రారంభించారు. రైతులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రీసర్వేలో తప్పులు ఒప్పులు ఉంటే తెలియజేయాలని అన్నారు.

పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి


ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పొగాకును ప్రభుత్వమే క్వింటం రూ.15వేల చొప్పున కొనుగోలు చేయాలని రైతు సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఆర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్థంబాల కూడలి వద్ద ధర్నా చేశారు. పొగాకును సాగు చేయండి.. కొనుగోలు చేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు చేతులెత్తేయడం దారుణమన్నారు. వేలాది ఎకరాల్లో పొగాకు పంటను రైతులు సాగు చేశారనీ కంపెనీ కొనుగోలు చేయకపోవడంతో పొలాల్లోనే ఉంచుకున్నార న్నారు.ఔ రాజాసాహెబ్, సురేంద్ర కుమార్, నబీ రసూల్ ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కళాశాలల హవా


స్వాతి(438/471) గీతాంజలి (955/1000) అనూష (990/1000) కృష్ణ శ్రీ (989/1000) మనోహర్ (981/100) దివ్య (979/1000)

ఆదోని అగ్రకల్చర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాలోల పట్టణంలో ప్రైవేట్ కళాశాలల హవా కొనసాగింది. కస్తూర్బా జనరల్ మొదటి ఏడాది ఫలితాల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. ఎంపీసీ గ్రూపులో స్వాతికి 438/470, సీనియర్ ఎంపీసీలో గీతాంజలి 955/1000 మార్కులతో టాపర్‌లుగా నిలిచారన్నారు. కేజీబీవీ ప్రొఫెనల్ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్ డబ్ల్యూలో 31మంది గాను 30 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆంజలి తెలిపారు.

అక్షర శ్రీ జూనియర్ కళాశాల విజయ దుందుభి

సీనియర్ బైపీసీ విభాగంలో అనూష 990/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. సీనియర్ బైపీసీలో అమీనా కతీబ్ 984/1000, ఉమ్మి సల్మా 982/1000, ఎంపీసీలో కృష్ణ శ్రీ 989/1000, జయశ్రీ 987/1000, కీర్తి 984/1000, జూనియర్ ఎంపీసీలో మనోజ్ 465/470, అభిషేక్, అక్షయాలకు 464/470, జూనియర్ బైపీసీలో నదియా ఫాతిమా, నూర్ నిషా 432/440 మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచినట్లు తెలిపారు.

డాక్టర్ జ్యోతిర్మయి జూనియర్ కళాశాలలో

తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ మురళి బాబు, ప్రెసిడెంట్ గోవిందరాజులు తెలిపారు. ద్వితీయ ఏడాది ఎంపీసీలో మనోహర్, కైసర్ జహాన్‌లకు 980/1000, ఎంఈసీలో ఉమాదేవి 971/1000, సీఈసీలో ఉజ్మత సేన్ 918/1000, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో శ్రీకర్ 462/470, ఎంఈసీలో పూజిత 486/500, సీఈసీలో సనా సుల్తానా 475/500 మార్కులు సాధించి కళాశాల టాపర్‌లుగా నిలిచారన్నారు.

● **నేషనల్ జూనియర్ కళాశాల టాపర్స్**

నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారని కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ శేఖర్ తెలిపారు. సీనియర్ ఎంపీసీలో దివ్య 979/1000, హసీనా 972/1000, జూనియర్ ఇంటర్ బైపీసీలో 434/440 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారని తెలిపారు.

నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రభంజనం

తమ విద్యార్థులు విజయ ఢంకా మోగించారని కరస్పాండెంట్ సంగటి దేవదానం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫిజియోథెరపీలో రాష్ట్రస్థాయిలోనే ద్వితీయ స్థానంలో ఉమ్మి ఐమాన్ 988/1000తో నిలిచారన్నారు. నర్సింగ్ విభాగంలో ఆస్మా 963/1000, షమాబాను 953/1000, షర్మిన్ 950/1000, రవి ఎమ్ఎల్‌టీలో 940/1000, మొదటి ఎంపిహెచ్ డబ్ల్యూ నర్సింగ్‌లో ఆయేషా సిద్దికా 493/500, శ్రీలత 492/500 పద్మావతి 490/500 ఎమ్ఎల్‌టీలో నికిత 488/500, మల్లేశ్వరి 482/500, దీపిక 481/500మార్కులు సాధించారన్నారు.

విశ్వ నారాయణ ఓకేషనల్ కళాశాలలో

కరస్పాండెంట్ మల్లికార్జున మాట్లాడుతూ ఒకేషనల్‌లోను రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో గౌస్ 980/1000, మహిమ కుమారి 929/1000, నిహారిక 925/1000 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ మొదటి ఏడాదిలో అంబిక 447/475, తేజస్విని 441/475 మార్కులు సాధించారన్నారు. ఒకేషనల్ మొదటి ఏడాదిలోని రాష్ట్ర స్థాయి ర్యాంకులు ముగ్గురుకి వచ్చాయని తెలిపారు. సుజాత 493/500, కల్పన 488/500, శాంతి 487/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారన్నారు.

నారాయణ జూనియర్ కళాశాలలో

నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభా చాటారని ప్రిన్సిపల్ వెంకటేశ్వరులు తెలిపారు.

సత్తా చాటిన అమ్మాయిలు


అంకిత (980)


శ్రావణి (976)

వెల్దుర్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడీయట్ ఫలితాల్లో అమ్మాయిలు సత్తాచాటారు. డా.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సీనియర్ బైపీసీలో జీ.అంకిత 980 మార్కులు సాధించి రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో రెండో స్థానంలో నిలిచింది. ఎంపీసీలో జీ.శ్రావణి 976 మార్కులు సాధించింది. వీరిరువురూ మండల టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఎంపీసీలో కె.ప్రసన్న 456 మార్కులు, బైపీసీలో ఎస్ అరుణ 436 మార్కులు సాధించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసూన విద్యార్థులను కు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ లో అబ్దుల్ ఫయాజ్ 965(ఎంపీసీ) , అఫ్సా తబస్సుమ్(బైపీసీ)946 మార్కులు, హెచ్ఈసీలో నరసింహుడు 944 సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో సౌమ్య419, బైపీసీలో షేక్ షైనాజ్ 417, షేక్ మెహక్ జహాన్ 410 మార్కులు సాధించారు. సీనియర్ లో 67శాతం, జూనియర్‌లో 46శాతం ఉత్తీర్ణ లంఎఎన ట్లు ప్రిన్సిపాల్ నాగభూషణంరెడ్డి తెలియజేశారు. కస్తూర్బా పాఠశాల సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సౌభాగ్యలక్ష్మీ 947 మార్కులు, ఆకాంక్ష 906 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో లిఖిత 456 మార్కులు సాధించి జిల్లా కేజీబీవీల్లో నెంబర్‌వన్‌గా నిలిచింది. నిఖిత 438 మార్కులు సాధించింది. సీనియర్‌లో 73 శాతం, జూనియర్‌లో 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ షాకీరాబేగం తెలియజేశారు.

100 శాతం ఉత్తీర్ణత

ఆస్పరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆస్పరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు పాసయ్యారు. మోడల్ కాలేజ్ 91శాతం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 85శాతం విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్‌లో కేజీబీవీ 74.2 శాతం, మోడల్ కళాశాలలో 71శాతం, జూనియర్ కళాశాలలో 74శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాళ్లు స్మైలీ, సమీల, నరసింహ యాదవ్ తెలిపారు. మంచి ఫలితాలు సాధించడంతో విద్యార్థులను వారు అభినందించారు. కస్తూర్బాలో ఎస్.నిర్మల అనే బైపీసీలో 966 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మోడల్ కళాశాలలో బైపీసీలో పుష్పావతి, సునీత 1000 మార్కులకు గాను 952 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

ఎమ్మిగనూరు

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

మంత్రాలయంలో పోటెత్తిన భక్తులు



శ్రీమఠం ప్రాంగణంలో రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో సందడిగా మారింది. రెండవ శనివారం, ఆదివారం సెలవు దినాలు కావటంతో దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, తుంగభద్ర నది తీరం భక్తులతో కోలాహలంగా మారింది. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవాల ఊరేగింపులో పాల్గొని పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆశీస్సులు పొందారు.

నవరత్నాల రథంపై ప్రహ్లాదరాయలు



నవరత్నాల రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు నవరత్నాల రథంపై విహరించారు. పౌర్ణమిని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాఘవరాయడికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించి స్వర్ణ కవచంతో చూడముచ్చటగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య నవరత్నాల రథంపై ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అంబేడ్కర్ జయంతికి తరలిరండి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలను వేలాది మందితో నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, భవనసాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ చైతన్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని సోగనూరు, కలుగొట్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ కన్వీనర్ దేవసహాయం, చైర్మన్ పరిగల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగే అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు దళిత, గిరిజనులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

భానుడి భగభగలు

● అల్లాడుతున్న జనాలు ● నిర్మానుష్యంగా వీధులు



మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిర్మానుష్యంగా ఉన్న వీధి

గోనెగండ్ల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఈ వేసవిలో చైత్రమాసంలో ఎండలు మెండుగా ఉంటే ఇక వైశాఖ మాసంలో చెప్పనవసరం లేదు. గత రెండు రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే జనం ఆరుబయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటి పోతుంది. దీంతో ప్రధాన వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇక మధ్యాహ్నం ఒంట గంటకు వీధుల్లో జనంతో పాటు పశుపక్షాదులు కూడా తిరగడం లేదు. కూల్‌డ్రింక్స్, చెరుకురసం షాపుల దగ్గర మాత్రం జనం రద్దీ కనిపిస్తుంది. రెండేళ్ల క్రితం ఇదే సమయానికి గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో ఎండ వేడిమికి తాళలేక కొండరాయి పగిలిన సంఘటన కూడా చోటు చేసుకున్నది. ఎండ వేడిమికి పెద్ద బండరాయి పగలడం జిల్లా వ్యాప్తంగా సంచలన సృష్టించింది. ఏప్రిల్‌లోనే9 ఈ విధంగా ఎండలు మండిపోతుంటే ఇక మేలో ఎండ తీవ్రత ఎంత ఉంటుందో అని జనం ఆందోళన చెందుతున్నారు.

పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

● రైతు సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పొగాకును ప్రభుత్వమే క్వింటం రూ.15వేల చొప్పున కొనుగోలు చేయాలని రైతు సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఆర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంబాల కూడలి వద్ద ధర్నా చేశారు. పొగాకును సాగు చేయండి.. కొనుగోలు చేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు చేతులెత్తేయడం దారుణమన్నారు. వేలాది ఎకరాల్లో పొగాకు పంటను రైతులు సాగు చేశారనీ కంపెనీ కొనుగోలు చేయకపో వడంతో పొలాల్లోనే ఉంచుకున్నారన్నారు.ఔ రాజాసా హె బ్, సురేంద్ర కుమార్, నబీ రసూల్ ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

● ప్రథమ ఇంటర్‌లో 76 శాతం, ద్వితీయ ఇంటర్‌లో 86 శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికలు

● బాలుర కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో 41 శాతం, ద్వితీయ ఇంటర్‌లో 69 శాతం ఉత్తీర్ణత



ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో బాలికలు సత్తాచాటారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో 301మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 248 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ ఏడాది ఇంటర్‌లో 258మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 220 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి ఏడాది 41శాతం, ద్వితీయ ఇంటర్‌లో 86శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్‌ియర్ బైపీసీలో మానస 440 మార్కులకు గాను 427 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అలాగే ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో వర్షిణీ 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఉత్తీర్ణసాధించి కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించి మిఠాయిలు తినిపించారు. అలాగే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో (బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ) 155మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ ఇంటర్‌లో (బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ) 102మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్‌లో 41శాతం, ద్వితీయ ఇంటర్‌లో 69శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో ఎం అరవింద్ 955 మార్కులు, సాయి ప్రసాద్ 935 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే బైపీసీలో మణికుమార్ 946, సీఈసీలో 867, హెచ్ఈసీలో రఘు 853 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీలో ఇలియాస్ 470 మార్కులకు గాను 418 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. అలాగే బైపీసీలో గణేష్ 396, సీఈసీలో బడేసాబ్ 414, హెచ్ఈసీలో బలరామ్ 444లు సాధించారు. ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు యల్లప్ప, రాజశేఖర్ రెడ్డి, రంగస్వామి, సిబ్బంది అభినందించారు.

ప్రైవేటు కళాశాల విద్యార్థుల హవా: పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ ఎంపీసీలో గిరివర్ధన్ సాయి 1000 మార్కులకు గాను 984 మార్కులు, ఎన్ శివాని 983, గాయత్రి 983 మార్కులు సాధించారు. బైపీసీలో నికిత 985, అంజూమ్ 960 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీలో సౌమ్య 470 మార్కులకు గాను 465, రాజ్యలక్ష్మి 462, రంజిత్ రెడ్డి 462 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ లో అబినయం 440 మార్కులకు గాను 435, సఫియ మహిన్ 429మార్కులు సాధించారు. వీరిని అధ్యాపకులు అభినందించారు.

● ఎమ్మిగనూరు మండలం కందనాతికి చెందిన ప్రవీణ్‌కుమార్ అన్నమయ్య జిల్లా గ్యారంపల్లిలో ఏపీఆర్‌జేసీలో బైపీసీ చదివాడు. ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కళాశాలలో మూడో స్థానంలో నిలిచాడు.

ప్రతిభ చాటిన 'ప్రభుత్వ' విద్యార్థులు



ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు

పెద్దకడుబూరు: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. పెద్దకడుబూరు మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో 91శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత ను సాధించగా, కస్తూర్బా ద్వితీయ సంవత్సరంలో 75శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో ఇంటర్‌లో విశాలాక్షి ఎంపీసీలో 964, వరలక్ష్మి 946, బైపీసీలో హాఫ్రిన్‌బీ 961, కే.జి శాంతి 940, ఎంఈసీలో లక్ష్మీ నరసింహులు 915, సీఈసీలో భవాని 875 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరంలో మహాలక్ష్మి ఎంపీసీలో 461 మార్కులు, బైపీసీలో గురుసాయినాథ్ 422, ఎంఈసీలో హసన్‌బాషా 437, సీఈసీలో ఫరీద 398 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో రాజేశ్వరి 888, కె.భార్గవి 884 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.జి నాగలక్ష్మి 470 మార్కులకు గాను 433, సౌమ్య 424 మార్కులు సాధించారు.

కడివెళ్ల మోడల్ స్కూల్‌లో...

ఎమ్మిగనూరు రూరల్: ఇంటర్ ఫలితాల్లో ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరంలో 58శాతం, ద్వితీయ సంవత్సరంలో 67శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఇందులో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో ఇర్ఫాన్ 423/470, బైపీసీలో 420/440, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో బి. ఉదయ్‌కిరణ్ 921/1000, బైపీసీలో ఎస్.పావని 897/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాఘవేంద్ర తెలిపారు.



ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయ సంకేతం చూపిస్తున్న విద్యార్థినులు, అధ్యాపకులు

ముగతి మోడల్ కళాశాలలో

నందవరం: ముగతి మోడల్ కళాశాలలో మొదటి సంత్సరం పరీక్షల 84 మంది రాయగా 55మంది పాసయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44 మంది పాసయ్యారు. కళాశాల టాపర్‌గా అశ్విని బైపీసీలో 393-440, రోహిని 390, కవిత ఎంపీసీలో 456, ఎంపీసీలో కవితకు 448, కీర్తన 394-500 సీఈసీలో, వరప్రసాద్ 388మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో మానస 958-1000 ఎంపీసీ, పవిత్ర ఎంపీసీ 939, పద్మ 841 బీపీసీ, యెహేజ్కేల్ 765, రాణి 686 మార్కులు సాధించారు. కేజీబీవీలో 19గాను, 11 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 67మందికి గాను 44 మంది పాసయ్యారు.

తగ్గిన ఉత్తీర్ణత శాతం



ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

గోనెగండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం ప్రతి ఏడాది తగ్గిపోతుంది. ఈ ఏడాది మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్ లో 115 మంది విద్యార్థులకు గాను కేవలం పదిమంది మాత్రమే (9 శాతం) మాత్రమే పాస్ అయ్యారు. రెండవ సంవత్సరం లో 91 మందికి గాను 16 మంది మాత్రమే (16 శాతం) పాస్ అయ్యారు. ఇక కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరం 22 మందికి గాను 14 మంది పాస్ అయ్యారు. రెండవ సంవత్సరం 20 మందికి గాను 12 మంది పాస్ అయ్యారు. ఇక మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రతిభను కనపరిచారు. జూనియర్ ఇంటర్‌లో 126 మంది విద్యార్థులకు గాను 57 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఇంటర్ లో 113 మందికి గాను 80 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఎంపీసీ విద్యార్థి మహేంద్ర 974మార్కులు సాధించారు. ఎంపీసీలో సంధ్య 974 మార్కులు, ఎంపీసీలో అనిత 970 మార్కులు, బైపీసీలో శ్రీజా 974 మార్కులు, సీఈసీలో వైశాలి 934 మార్కులు సాధించారు. అలాగే జూనియర్‌లో ఎంపీసీ శిల్ప 439, ఇందు 435, సోని 430, బైపీసీలో చంద్రకాలి 416 మార్కులు సాధించారు.

లక్ష్యాన్ని మించి పన్నుల వసూళ్లు..

● టార్గెట్ రూ. 6.10కోట్లు.. వసూళ్లు రూ. 8.49కోట్లు

● ఈ ఏడాది లక్ష్యం రూ. 8.50కోట్లు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లలో ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. వేరుశనగ క్రయవిక్రయాల్లో ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ పెట్టింది పేరు. ఇక్కడ క్రయవిక్రయాలు ఎంతో పారదర్శకతంగా జరుగుతాయనే నమ్మకంతోనే రైతులు ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌కు వచ్చేందు ఇష్టపడతారు. వేరుశనగ క్రయవిక్రయాల్లోనే కాకుండా మార్కెట్ సెస్సు వసూళ్లలోను లక్ష్యాన్ని మించి అత్యధికంగా వసూళ్లు చేసి జిల్లాలోనే ముందు వరుసలో నిలిచింది.

●2024-25 లక్ష్యం రూ. 6.10కోట్లు.. సెస్సు వసూళ్లు రూ. 8.49కోట్లు

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 2024-25లో సెస్సు వసూళ్ల లక్ష్యం రూ. 6.10కోట్లు కాగా ఊహించని విధంగా రూ. 8,49,71,000 కోట్లు వసూలు కావటం విశేషం. 2023-24లో మార్కెట్ సెస్సు వసూళ్ల లక్ష్యం రూ. 4.50కోట్లు కాగా రూ. 6.10కోట్లు వసూలు అయింది. వరుసగా రెండేళ్లు కోటిన్నర నుంచి రెండున్నర కోట్ల వరకు ఆదాయం పెరగటం మార్కెట్ వర్గాలను ఆనందానికి గురిచేస్తుంది. వ్యవసాయమార్కెట్ కమిటీకి పంట ఉత్పత్తులు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచే కాక కోడుమూరు, పత్తికొండ, డోన్, మంత్రాలయం, పక్క జిల్లాలైన అనంతపురంలోని గంతకల్లు, గుత్తితో పాటు తెలంగాణలోని అయిజ, గద్వాల ప్రాంతాలనుంచి రైతులు తీసుకొస్తారు. దీంతోనే మార్కెట్‌కు ఊహించిన దానికన్న అధికంగా సెస్సు వసూళ్ల అయింది.



ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

అంతేగా మార్కెట్ కమిటీ ప్రత్యేశ్రేణి కార్యదర్శి ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే పంట ఉత్పత్తులనుంచి సెస్సు వసూళ్ల చేయటంతో ఘనసీయమైన పురోగతి కనిపించింది. అయితే ఈ స్థాయిలో మార్కెట్‌కు ఆదాయం ఉన్నా రైతులకు అవసరమైన సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే పంట ఉత్పత్తులు తడవాల్సిందే. అలాగే మార్కెట్‌కు భారీ స్థాయిలో సరుకు వచ్చినప్పుడు పంట ఉత్పత్తులను విక్రయించేందుకు రైతులు మార్కెట్‌లోని రహదారులపై పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.

● **2025-26 లక్ష్యం రూ. 8.50కోట్లు:** వ్యవసాయ మార్కెట్ కమిటీ సెస్సు వసూళ్ల లక్ష్యం ఉన్నతాధికారులు రూ. 8.50కోట్లుగా నిర్ణయిం చారు. 2024-25లో ఊహించని విధంగా 8,49,71,000లు సెస్సు వసూలు కావటంతో ఈ ఏడాది లక్ష్యం రూ. 8.50కోట్లు టార్గెట్‌గా పెట్టారు. నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ ఏడాది కూడా లక్ష్యాన్ని మించి సెస్సు వసూలు అవుతుందని మార్కెట్ సెక్రటరీ పద్మజ తెలిపారు.

కారు ఢీకొని.. ముగ్గురికి తీవ్ర గాయాలు

మంత్రాలయం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలకల డోణ గ్రామంలో పెళ్లి వేడుకల్లో రోడ్డు దాటుతున్న వారిని కారు ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈరోడ్డు ప్రమాదం శుక్రవారం రాత్రి జరిగింది. మంత్రాలయం నుంచి అనంతపురం వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి పెళ్లి ఊరేగింపులో రోడ్డు దాటుతున్న మాధవరం నర్సన్న ఇబ్రంపురం గ్రామానికి చెందిన మహనంది, చిలకలడోణ గ్రామానికి చెందిన నల్లనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన కారును గ్రామస్థులు ధర్మపురం టోల్‌గేట్‌వద్ద ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు చేస్తే కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ

● 12 మందిపై కేసు నమోదు

మంత్రాలయం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూగూరు గ్రామంలో శాంతిరాజు, దర్జి బాలరాజు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు కట్టెలతో రాళ్లతో కొట్టుకోవడంతో 12మందిపై కేసు నమోదు చేసినట్లు మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం రాత్రి మహిళను దుర్భాషలాడారని ఒకరిపైఒకరు మాటామాట పెంచుకుని ఘర్షణకు దారి తీసింది. ఇందులో గర్జి రత్నమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు రచ్చుమర్రికి చెందిన శాంతిరాజు, చార్లెస్, సూగూరు గ్రామానికి చెందిన ఆదాము, సుధాకర్, తలారి తోటయ్య, మనోజ్, ప్రేమ్‌కుమార్, సుందర్‌రాజులపై ఎనిమిది మంది కాగా శాంతిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరో వర్గం సూగూరు చెందిన బాలరాజు, రాజు, దావీదు, వసంతరాజులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

తరలివచ్చిన భక్తులు

గోనెగండ్ల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రబాడు గ్రామంలో అంపయ్య పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామప్రజలు, భక్తులు చెన్నకేశవస్వామి రథోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రెండు రోజలుగా జాతరను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా వెండి ఆభరణాలతో, పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా శోభాయమానంగా అలంకరించారు. చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు రథాన్ని లాగారు. అలాగే అయ్యకొండ గ్రామంలో చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి ప్రభోత్సవం కన్నుల పండుగగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి భజన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అలాగే వేముగోడు గ్రామంలో సుంకులాపరమేశ్వరి దేవి జాతర రథోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ శివార్ల వరకు రథం లాగారు. అంతకుముందు దేవాలయం దగ్గర ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా సీఐ విజయభాస్కర్ బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా చెన్నకేశవస్వామి ప్రభోత్సవం

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండల పరిధిలోని కొటేకల్లు గ్రామంలో శనివారం చెన్నకేశవస్వామి ప్రభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివార్లకు అర్చకులు నరసింహాచారి ఆధ్వర్యంలో జలాభిషేకం, హోమం, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి ఇచ్చి ప్రత్యేక అలంకరణలు చేశారు. సాయంత్రం స్వామివారి ప్రభోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



గోనెగండ్ల మండలం వేముగోడులో రథోత్సవానికి హాజరైన భక్తులు

కడిమెట్లలో.. ఎమ్మిగనూరు మండలంలోని కడిమెట్ల గ్రామంలో చెన్నకేశవస్వామి మహారథోత్సవాన్ని గ్రామస్థులు అంగరంగ వైభవంగా ఊరేగించారు. గ్రామ పెద్దల సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చెన్నకేశవస్వామి ప్రతిమను రథంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

రామదాసుస్వామి రథోత్సవం: మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామంలో రామదాసు స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి అర్చకులు జలాభిషేకం, పుష్పాభిషేకం, కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని భక్తులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి రథోత్సవానికి గజమాలలతో అలకరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎర్రబాడులో చెన్నకేశవస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

పంపాపతి జాతర

నందవరం: మండల కేంద్రమైన నందవరం పంపాపతి జాతర శనివారం ఉప సర్పంచ్ శివారెడ్డిగౌడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చి పంపాపతి ఆలయంలో పూజలు చేశారు. ఆలయంలో పంపాపతిస్వామికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం పంపాపతి పల్లకోత్సవాన్ని ఊరేగించి తిరిగి యథా స్థానానికి చేర్చారు. కార్యక్రమంలో రమేశప్పగౌడు, దత్తప్పగౌడు, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



నందవరంలో ప్రభోత్సవానికి హాజరైన జనం



ఎమ్మిగనూరు మండలం కొటెకల్లులో..



గోనెగండ్ల మండలం అయ్యకొండలో..